క్లుప్తంగా

ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు

సీతానగరం: అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాల నిమిత్తం ఆదివారం నిర్వహించిన ప్రవేశపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డీసీఓ టి.పద్మజ అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలంలోని జోగింపేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాలయంలో జరిగిన పరీక్షల కేంద్రాన్ని డీసీఓ పద్మజ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జోగింపేటలో నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో భాగంగా ఉదయం 5వ తరగతి పరీక్షకు 220 మంది దరఖాస్తు చేసుకున్నారని 197 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు 134 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 117 మంది హాజరయ్యారన్నారు. ఈ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని చెప్పారు.

నేడు 'వైఎస్సార్ చేయూత'

సాలూరు: మండలంలోని బాగువలసలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం సోమవారం నిర్వహించనున్నట్లు వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి మంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

అరకు ఎంపీ టికెట్ టీడీపీకి కేటాయించాలి



మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

పార్వతీపురం: అరకు పార్లమెంట్ నియోజకవర్గం సీటును టీడీపీకి కేటాయించాలని గిరిజన సంఘం నాయకులు బి.రామారావు, డి. సీతారాంతోపాటు పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం వారు మాట్లాడుతూ పొత్తుల్లో భాగంగా అరకు ఎంపీ స్థానాన్ని బీజేపీకి కేటాయిస్తున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయని, ఇదే జరిగితే ఏడు నియోజకవర్గాలలో ఏ ఒక్క గిరిజనుడూ బీజేపీకి ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. బీజేపీ అభ్యర్థిగా కొత్తపల్లి గీతకు ఎంపీ టికెట్ కేటాయిస్తే ఓటమి తప్పదని స్పష్టం చేశారు. ఆమె నిజమైన గిరిజనురాలు కాదని, ఆమెపై కేసులు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. అసలైన గిరిజనులకే ఎంపీ సీటును కేటాయించాలని కోరారు.

పట్టణంలో సిద్ధం ప్రత్యక్ష ప్రసారం



పట్టణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధం ప్రత్యక్ష ప్రసారం



వీక్షిస్తున్న ఎమ్మెల్యే జోగారావు, పార్టీ నాయకులు

పార్వతీపురం టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మేదరమెట్లలో ఆదివారం నిర్వహించిన సిద్ధం సభను పార్వతీపురం పట్టణంలోని బంధం వారి వీధిలో ప్రత్యక్ష ప్రసార స్క్రీన్ ఏర్పాటు చేసి వీక్షించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభ సందేశాన్ని పార్టీ నాయకులు ఆద్యంతం ఆసక్తిగా చూశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోనుగౌరీశ్వరి, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధంకండి..

- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



వైఎస్సార్‌సీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

పాచిపెంట: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పిలుపునిచ్చారు. మండలంలోని గురివినాయుడుపేటలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు స్వగృహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి ఓటరూ ఓటు వేసేలా చూడాల్సిన బాధ్యత బూత్ కార్యకర్తలపై ఉందని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు.

అభివృద్ధే రాజన్న అజెండా..



పూర్తయిన టిడ్కో ఇళ్ల వద్ద ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

- మంత్రి పీడిక రాజన్నదొర హయాంలో ముమ్మరంగా అభివృద్ధి పనులు

ఇది కదా.. అభివృద్ధి

సాలూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. ఇందులో భాగంగా సాలూరు నియోజకవర్గం కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందుతోంది. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పీడిక రాజన్నదొర సంక్షేమమే జెండాగా.. అభివృద్ధే అజెండాగా భావించి తనదైన శైలిలో పనిచేస్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు నియోజకవర్గంలో తిష్టవేసిన ఏళ్లనాటి సమస్యలను పరిష్కరిస్తూ ప్రజా మనస్సుల్లో సుస్థిర స్థానం సంపాదించుకుంటున్నారు. గత పాలకుల్లా కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకోవడం కాకుండా.. పనులు పూర్తి చేస్తూ అసలైన అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు 8,14,539 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల ద్వా రా 1,628 కోట్లుకు లబ్ధి చేకూరింది. ఈ నగదు ఆయా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ కావ డంతో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పోయింది. అలాగే ప్రభుత్వ భవనాలు, వంతెనలు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులకు మరో 1300 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. పంచాయతీరాజ్ (పీఆర్ఐ, పీఐయూ), ఆర్అండ్‌బీ, ట్రైబల్ వెల్ఫేర్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, తదితర శాఖల ద్వారా సుమారు 15,857 పనులు మంజూరు కాగా ఇందులో సుమారు ఏడు వేల పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయి.



కొత్తవలస సచివాలయ భవనం



పూర్తయిన కరడావలస బీటీ రోడ్డు

కొన్ని ముఖ్యమైన డిపార్ట్‌మెంట్‌ల ద్వారా చేసిన పనులు వివరాలు

డిపార్ట్‌మెంట్ /పని పేరు	మంజూరైన పనులు	అంచనా వ్యయం (రూ.కోట్లల్లో)
పంచాయతీరాజ్ (పీఆర్ఐ)	2720	87.10
పంచాయతీరాజ్ (పీఐయూ)	51	183.67
ఆర్అండ్‌బీ	55	152.50
ట్రైబల్ వెల్ఫేర్	536	183.37
ఇరిగేషన్	54	113.95
ఆర్‌డబ్ల్యూఎస్	796	152.41
నాడు - నేడు (హాస్పిటల్స్)	7	28.37
ఏపీ టిడ్కో ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్	5	90.52
మున్సిపల్ ఇంజినీరింగ్	333	24.05
నేషనల్‌హైవే	3	52.20
ఏపీఈపీడీసీఎల్	460	16.74
హౌసింగ్	10,837	195.07



నిర్మాణంలో వంద పడకల ఆస్పత్రి

"సంక్షేమం, అభివృద్ధే మా ప్రాధాన్యం

ప్రజాసంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. వందల కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. మాది చేతల ప్రభుత్వమని నిరూపించుకున్నాం. - పీడిక రాజన్నదొర, ఉప ముఖ్యమంత్రి

మేమంతా జగనన్న వెంటే



కండువాలు వేసి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

- వైఎస్సార్‌సీపీలో చేరిన వారిని స్వాగతించిన ఎమ్మెల్యే అలజంగి

సీతానగరం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి, పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని, తామంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటామని సీతానగరం మండలంలోని రంగంపేట, అనంతరాయుడుపేట గ్రామాల స్థానిక నాయకులు, కార్యకర్తలు అన్నారు. ఈ మేరకు రంగంపేట, అనంత రాయుడుపేట గ్రామాలనుంచి వచ్చిన వందలాదిమందికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పెద్దలు ఎం.సింహాచలం, పోల సరస్వతి, కోట రామకృష్ణ, ఎన్ వెంకటేష్, పి.వెంకటరమణ మాట్లాడుతూ తామంతా జగనన్న ప్రభుత్వంలో వివిధ రకాల సంక్షేమ పథకాలు పొందామని, పొందిన లబ్ధితో తమపిల్లల్ని, చదివించడానికి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డాయన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు ఓట్లు వేసి రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తల నుద్దేశించి ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న



వైఎస్సార్‌సీపీలో చేరిన పెదబొండపల్లి యువత



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు పీఎస్ఎన్‌ను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

వారికి జగనన్న ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రంగంపేట, అనంతరాయుడుపేట గ్రామాల నుంచి స్వచ్ఛందంగా వచ్చి వైఎస్సార్‌సీపీ కండువాలు వేయించుకుని జగనన్నకు మద్దతు నిస్తామనడం అభినందనీయమన్నారు. రంగంపేట పంచాయతీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, మండల నాయకులు వై. వెంకటరమణ, పి.తిరుపతిరావు, పి.సత్యం, ఎస్ వెంకటేష్, అలజంగి సత్యం, కురమాన శ్రీనివాసరావు, బి.ముకుందరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన పెదబొండపల్లి యువత

పార్వతీపురం టౌన్: పార్వతీపురం మండలంలోని పెదబొండపల్లి గ్రామానికి చెందిన టీడీపీ యువత ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం జగనన్నతోనే సాధ్యమని నమ్మి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారికి ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన పీఎస్ఎన్

టీడీపీలో చురుకైన పాత్ర పోషిస్తున్న పోల సత్యనారాయణ వైఎస్సార్‌సీపీలో ఆదివారం చేరారు. ఎమ్మెల్యే జోగారావు తనను కలిపి వైఎస్సార్‌సీపీలోకి సాదరంగా ఆహ్వానించడంతో ఆయన మాట కాదనలేక నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకుని పార్టీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ విజయానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా చెప్పారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు మనమందరం శాయశక్తులా కృషి చేస్తామని పోల సత్యనారాయణ ఆకాంక్షించారు.

బీటీ రోడ్డు ప్రారంభం



బీటీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ప్రజల అండదండలు పార్టీకి బలమని, బడుగు, బలహీన వర్గాలు, రైతులు, నిమ్నజాతులు, యువత, అన్ని వర్గాల సంక్షేమమే వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన బలిజిపేట మండలంలోని పి.రావివలసలో రూ.70లక్షలతో 970మీటర్లు పొడవుగా నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. రోడ్డు ప్రారంభానికి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు పి.రావివలస గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం.సాంబమూర్తి, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, పలగర సహకార సంఘం అధ్యక్షుడు జి.పకీరునాయుడు, వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, వైఎస్సార్‌సీపీ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గేశ్వరి, ఎస్.లక్ష్మణరావు, డి.శంకరరావు, ఎస్.చిరంజీవి, బి.రామచంద్రరావు, పి.సత్యనారాయణ, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఏర్పాటులో కీలక భూమిక పోషించాలి

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురం టౌన్: 2024 సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ప్రతి ఒక్క వైఎస్సార్‌సీపీ కార్యకర్త కీలక భూమిక పోషించాని ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు పార్వతీపురం పురపాలక సంఘంలోని 21వ పోలింగ్ బూత్ పరిధిలో గల 23-24 వార్డుల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం బోటు వీధిలో గల వార్డు కౌన్సిలర్ నివాసం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి, వైఎస్సార్‌సీపీకి అత్యధిక పోలింగ్ ఎలా నమోదు చేయాలన్న అంశాలపై అందరికీ దిశానిర్దేశం చేశారు. బూత్ పరిధిలో గల ప్రతి ఒక్క ఓటర్‌నూ నేరుగా కలుసుకుని మన ప్రభుత్వం వారికి చేసిన మేలును తెలియచేయాలని సూచించారు. మన భవిష్యత్ మరింత బాగుండాలన్నా, సంక్షేమ, అభివృద్ధి పథకాలు కొనసాగాలన్నా, అందరూ తప్పక వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలిచి మన ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంత్రి రవి కుమార్, కౌన్సిలర్ మంత్రి ఉమామహేశ్వరి, పార్టీ నాయకుడు బలగ శ్రీరాములు నాయుడు, కౌన్సిలర్లు రణభేరి చిన్నం నాయుడు, ఎ.త్రినాథ, కన్వీనర్లు రెడ్డి రవికుమార్, ఇజ్జురాపు పోలినాయుడు, ఢిల్లీశ్వర రావు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు, గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రామచంద్రరావు

మక్కువ: చిన్నారుల్లో రక్తహీనత లేకుండా చర్యలు చేపట్టాలని డ్వామా పీడీ కె. రామచంద్రరావు అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్నారుల్లో రక్తహీనత లోపించడంతో అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే చేపట్టి రక్తహీనత ఉన్న చిన్నారులకు గుర్తించి, మందులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.దేవకుమార్, మక్కువ, శంబర వైద్యాధికారులు హరికృష్ణ, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రిజం 10పై అధికారులు వివరించాలి



మాట్లాడుతున్న డీఎంఓ జగన్‌మోహనరావు

సీతానగరం: మాతాశిశు ఆరోగ్యఅభివృద్ధికి సమష్టి కృషి చేయాలని డీఎంఓ డాక్టర్ టి.జగన్‌మోహనరావు, డీఆర్‌డీఏ పీడీ వైసత్యంనాయుడు కోరారు. ఈ మేరకు ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ అధ్యక్షతన సీతానగరం, బలిజిపేట మండలాల వైద్య, డీఆర్‌డీఏ, అడాప్షన్ అధికారులు, స్వయం సహాయక సంఘాలతో ప్రిజం 10 సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ వై.సత్యం నాయుడు మాట్లాడుతూ నిర్దేశించిన అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు సేవలందించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సిబ్బంది వారి పరిధిలో అర్హులైన జంటల నుంచి గర్భిణుల గుర్తింపు, ప్రిజం 10 గురించి వివరించాలని కోరారు. డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలో ప్రత్యేక ఆరోగ్య పర్యవేక్షణ నిమిత్తం నియమించిన అడాప్షన్ అధికారులు వైద్య సిబ్బంది నిర్దేశించిన గర్భిణులు, బాలింతల గృహసందర్శన చేయాలని సూచించారు. నెలలో మూడు పర్యాయాలు తప్పనిసరిగా సందర్శించాలని కోరా రు. గర్భిణులు, బాలింతల్లో ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలున్నా ఆరోగ్య నివేదికలు సంబంధిత వైద్యాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఆరోగ్య నివేదికల్లో హెచ్చుతగ్గులున్నా ముఖ్యంగా హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నా సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే ఐసీడీఎస్ అధికార సిబ్బంది శిశువుల ఆరోగ్యం, తీసుకోవాల్సిన పోషకాహారం, తీసుకోవలసిన జాగ్రత్తలపై సమాచారం సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బి పావని, డాక్టర్ శౌధర్, డాక్టర్ నిహారిక, సీహెచ్ఓ ఎస్వీ రమణ పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి..

- మీ బ్యాంక్ ఖాతాలకు జమైన నగదే మా సంక్షేమ పాలనకు సాక్ష్యం
- మహిళల అభివృద్ధికి పెద్దపీట
- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



మక్కువ: మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న మంత్రి రాజన్నదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు

పాచిపెంట: ప్రజాసంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తూ, ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని ఉప ముఖ్యమంత్రి, గిరిజనశాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని గురివినాయుడుపేటలో ఎంపీపీ బడ్నాన ప్రమీల అధ్యక్షతన వైఎస్సార్ చేయూత నాలుగో విడత పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ, మండలంలో నాలుగు విడతల్లో చేయూత ద్వారా 2,997 మంది లబ్ధిదారులకు 19,69,30,000 రూపాయలను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అందించారని వివరించారు. మహిళలకు పదవులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారని, అలాగే అనేక సంక్షేమ పథకాలు వారి పేరుమీదే అందజేసి ఆర్థిక స్వావలంబనకు కృషి చేశారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌సీపీ అజెండా అని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలు, యువత, రైతులను మోసం చేసిందని ఆరోపించారు. నాడు జన్మభూమి కమిటీల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. నేడు వలంటీర్ల వ్యవస్థ ద్వారా అవినీతి రహితంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, గత టీడీపీ పాలనలో ఎమ్మెల్సీగా పనిచేసిన సంధ్యారాణి సాలూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. నియోజకవర్గంలో రోడ్లు, వంతెనల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని వివరించారు. ప్రజాశీర్వాదంతోనే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, మరోమారు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిఇ చిత్రపటానికి లబ్ధిదారులు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ కొత్రజన్ని సింహాచలం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు, ఉపాధ్యక్షుడు పాచిపెంట వీరంనాయుడు, జిల్లా కార్యదర్శి డోల బాబ్జి, వైస్ ఎంపీపీలు కొరిపల్లి రవీంద్ర, సర్పంచ్ గొట్టాపు చిట్టెమ్మ, జేసీఎస్ కన్వీనర్ గౌరీశ్వరరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు గండిపల్లి రాము, చింత సీతయ్య, సోముల లచ్చయ్య, ఇజ్జాడ అప్పలనాయుడు, సలాది అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.



పాచిపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోవద్దు..

మక్కువ: చంద్రబాబు మాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎంపీడీఓ పి.దేవకుమార్ అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ, 2014 ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబునాయుడు మరోసారి ప్రజలను మోసం చేసేందుకు తప్పుడు హామీలతో వస్తున్నాడన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ పాలన కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఎన్ని పార్టీలు కలిసినా జగనన్నను ఓడించలేరని స్పష్టం చేశారు. అనంతరం మహిళలు సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీపీ పారమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రంగునాయుడు పాల్గొన్నారు.